# మానవ అభివృద్ధి సూచి (HDI)

1. ప్రజల ఎంపికలను విస్తృతం చేయడం తోపాటు, ప్రజా శ్రేయస్సును పెంపొందించే క్రమాన్ని మానవాభివృద్ధి అన్నదెవరు?

జ: **మహబూబ్-ఉల్-హక్ (పాకిస్థాన్)**

2. మానవాభివృద్ధి సూచికను రూపొందించినవారు?

జ: **మహబూబ్-ఉల్-హక్ (1990లో)**

3. ఏ భారతీయ ఆర్థికవేత్త భావాలు హెచ్‌డీఐ రూపకల్పనలో కన్పిస్తాయి? **జ:అమర్త్యసేన్**

4. అమర్త్యసేన్‌కు అర్థశాస్త్ర నోబుల్ బహుమతి ఎప్పుడు లభించింది? **జ: 1998**

5. అర్థశాస్త్రంలో నోబుల్ బహుమతి ప్రవేశ పెట్టిన సంవత్సరం? **జ: 1969**

6. అర్థశాస్త్రంలో తొలి నోబుల్ బహుమతి ఎవరికి లభించింది? **జ: రాగ్నార్‌ఫ్రిష్ (1969)**

7. హెచ్‌డీఐని ఎవరు రూపొందిస్తున్నారు?

జ: **ఐక్యరాజ్యసమితికి చెందిన యూఎన్‌డీపీ (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం)**

8. మానవాభివృద్ధి సూచికను ప్రతి ఏటా ఎందులో భాగంగా ప్రచురిస్తున్నారు?

జ: **హెచ్‌డీఆర్ (హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్ట్) మానవ అభివృద్ధి నివేదిక**

9. యూఎన్‌డీపీ తన హెచ్‌డీఆర్‌లో రూపొందించే సూచికలు?

జ: 1. **హెచ్‌డీఐ**–1990 (హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్) – 1990

2. **జీడీఐ**–జెండర్ రిలేటెడ్ ఇండెక్స్– 1995

3. **జీఈఎం**–జెండర్ ఎంపవర్‌మెంట్ మెజర్ మెంట్ 1995(లింగ సాధికారక సూచి)

4. **హెచ్‌పీఐ**–I-1997–హ్యూమన్ పావర్టీ ఇండెక్స్(మానవ పేదరిక సూచీ)

5. **హెచ్‌పీఐ**–II-1998–హ్యూమన్ పావర్టీ ఇండెక్స్(మానవ పేదరిక సూచీ)

6. **టీఏఐ**– టెక్నాలజీ అచీవ్‌మెంట్ ఇండెక్స్ – 2001

10. మానవాభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)ని గణించడానికి తీసుకునే అంశాలు?

జ: **1. ఆయుర్దాయం, 2.అక్షరాస్యత/విజ్ఞానం**

**3. జీవన ప్రమాణం**

11. దేన్ని ప్రజల ఆరోగ్యం, దీర్ఘకాల జీవనానికి సూచికగా భావిస్తారు?

జ: **ఆయుర్దాయం – దీనిని పుట్టినప్పటి నుంచి లెక్కిస్తారు**

12. హెచ్‌డీఐలోని అక్షరాస్యత లేదా విజ్ఞానం లో దేనికి ప్రాధాన్యం ఇస్తారు?

జ: **విద్యకు, ఇందులో...**

ప్రాథమిక, ద్వితీయ, తృతీయ విద్యల్లో ఉమ్మడి నమోదు నిష్పత్తికి 1/3 వంతు; వయోజన అక్షరాస్యత 2/3 వ వంతు ప్రాధాన్యమిస్తారు.

13. హెచ్‌డీఐలోని  జీవన ప్రమాణాన్ని ఎలా గణిస్తారు?

**జ: వాస్తవ తలసరి ఆదాయం ద్వారా గణి స్తారు. దీనిని పీపీపీ (పర్చేసింగ్ పవర్ పారిటీ) ఆధారంగా గణిస్తారు. పీపీపీనే అమెరికన్ డాలర్లలో ‘‘కొనుగోలు శక్తి సమానత’’ అంటారు.**

14. హెచ్‌డీఐలోని అంశాలకు ఎలాంటి విలువలు ఇస్తారు?

**జ: ఆయుర్ధాయం, అక్షరాస్యత, జీవన ప్రమాణానికి సమాన విలువ.**

15. హెచ్‌డీఐ గణించేందుకు ఉపయోగించే ఫార్ములా?

$$HDI = \frac{LEI + EAI + SLI}{3}$$

LEI - Life Expectency Index - ఆయుర్ధాయం సూచీ

EAI - Educational Attainment Index - అక్షరాస్యత సూచీ

SLI - Standard of Living Index - జీవన ప్రమాణ సూచీ

16. హెచ్‌డీఐలోని ప్రతి అంశ సూచీని ఎలా గణిస్తారు?

జ: సూచీ గణన=

$$\frac{\text{వాస్తవ విలువ} - \text{కనిష్ట విలువ}}{\text{గరిష్ట విలువ} - \text{కనిష్ట విలువ}}$$

17. యూఎన్‌డీపీ హెచ్‌డీఐ నిర్మితిలో పరిగణించే విలువలు?

**జ: ప్రతి అంశానికి కనిష్ట, గరిష్ట విలువలు ఇస్తారు.**

18. ఆయుర్ధాయ సూచీ(LEI - Life Expe-ctancy Index)ని పుట్టినప్పటి నుంచి గణిస్తారు. దీనిలో తీసుకునే విలువలు?

**జ: కనిష్టం– 25సం॥, గరిష్టం – 85 సం॥**

19. అక్షరాస్యత సూచీ (EAI - Educational Attainment Index)లో తీసుకునే విలువలు?

**జ: EAIలో రెండు అంశాలు తీసుకుంటారు**

1. వయోజన అక్షరాస్యత 2/3 వ, వంతు విలువ ఇస్తారు
2. ఉమ్మడి నమోదు నిష్పత్తికి 1/3వ వంతు విలువ ఇస్తారు

ఈ రెండింటికి కూడా కనిష్ట విలువ 0%గా, గరిష్ట విలువ 100%గా తీసుకుంటారు.

20. జీవన ప్రమాణ సూచీ (SLI) విలువను ఎలా తీసుకుంటారు?

జ: SLIని **వాస్తవ తలసరి ఆదాయం ద్వారా గణిస్తారు. దీన్ని అమెరికన్ డాలర్లలో ‘కొను గోలు శక్తి సమానత’(పీపీపీ–పర్చేసింగ్ పవర్ పారిటీ)ఆధారంగా లెక్కిస్తారు.**

ఈ పీపీపీ కనిష్ట విలువ 100 అమెరికన్ డాలర్లు, గరిష్ట విలువ 40,000 అమెరికన్ డాలర్లుగా

తీసుకుంటారు.

21. హెచ్‌డీఐ విలువ ఏ సంఖ్యల మధ్య ఉంటుంది? **జ: 0 –1 మధ్య ఉంటుంది**

'0' అతి తక్కువ స్థితిని సూచిస్తుంది

'1' అత్యుత్తమ స్థితిని సూచిస్తుంది

22. హెచ్‌డీఐ పాయింట్ల ఆధారంగా దేశాలను ఎన్ని రకాలుగా యూఎన్‌డీపీ వర్గీకరిం చింది? **జ: మూడు**

23. యూఎన్‌డీపీ ప్రకారం అల్పమానవా భివృద్ధి దేశాలు అంటే?

**జ: 0.0–0.50 పాయింట్లు సాధించిన దేశాలు**

24. యూఎన్‌డీపీ ప్రకారం మధ్యస్థాయి మానవాభివృద్ధి దేశాలు అంటే?

**జ: 0.51–0.79 పాయింట్లు సాధించిన దేశాలు**

25. యూఎన్‌డీపీ ప్రకారం అధిక మానవాభివృద్ధి దేశాలు?

**జ: 0.80–1.0 పాయింట్లు సాధించిన దేశాలు**

26. హెచ్‌డీఐ ఏ రకమైన సూచిక?

**జ: సాంఘిక, ఆర్థిక అంశాల కలయిక**

27. 2010లో యూఎన్‌డీపీ విడుదల చేసిన హెచ్‌డీఐ ఎన్నోది? **జ:20**

28. 2010 హెచ్‌డీఐని యూఎన్‌డీపీ ఏ పేరుతో విడుదల చేసింది?

**జ: ''ద రియల్ వెల్త్ ఆఫ్ నేషన్స్ పాత్ వే టు ద డెవలప్‌మెంట్ రిపోర్ట్''**

29. 2010 హెచ్‌డీఐ రిపోర్ట్ ఎన్ని దేశాలకు విడుదల చేసింది? **జ: 169**

30. హెచ్‌డీఐ–2010లో మొదటి ర్యాంక్ సాధిం చిన దేశం? **జ: నార్వే (0.938 పాయింట్లు)**

31. హెచ్‌డీఐ–2010లో రెండు, మూడు ర్యాంకులు సాధించిన దేశాలు?

**జ: 2) ఆస్ట్రేలియా, 3) న్యూజిలాండ్**

32. హెచ్‌డీఐ–2010లో చివరి ర్యాంక్ (169) సాధించిన దేశం?

**జ: జింబాబ్వే (0.140 పాయింట్లు)**

33. హెచ్‌డీఐ–2010లో ఇండియా ర్యాంక్?

**జ: 119 (0.519 పాయింట్లు)**

34. తూర్పు ఆసియా, పసిఫిక్ దేశాల్లో అత్యు త్తమ హెచ్‌డీఐ ర్యాంక్ సాధించిన దేశం?

**జ: ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా – 12వ ర్యాంక్**

35. ఆసియా దేశాల్లో చివరి ర్యాంక్ సాధించిన దేశం? **జ: అఫ్గానిస్తాన్ (155వ ర్యాంక్)**

36. హెచ్‌డీఐ–2010 రిపోర్ట్‌లో యూఎన్‌డీపీ చేసిన ప్రాథమిక మార్పులు?

జ:1. అక్షరాస్యతలో ఏడేళ్ల వయసును పరిగణనలోకి తీసుకోకుండా, పాఠశా లలో చేరిన ప్రతి విద్యార్థిని అక్షరా స్యులుగా పరిగణించారు.

2.తలసరి ఆదాయ గణాంకాల్లో స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)కి బదులు స్థూల జాతీయ ఉత్పత్తి (జీఎన్పీ) చేర్చారు.

37. హెచ్‌డీఐ-2010 రిపోర్ట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన సూచీలు ఎన్ని? అవి ఏవి?

**జ:3 సూచీలు**

1. అసమానతల మిళితమైన మానవ అభివృద్ధి సూచీ – The Inequality Adjusted HDI (I HDI)
2. లింగ సంబంధిత అసమానత సూచీ– The Gender Inequality Index
3. బహుముఖ పేదరిక సూచీ–The Multidimesional Poverty Index (MPI)

38. అసమానతల మిళితమైన మానవ అభివృద్ధి సూచీ(I HDI) ఏ అంశాల ఆధారంగా లెక్కించారు?

**జ: ఆదాయం, ఆరోగ్యం, విద్య అంశాల్లోని వ్యత్యాసాల ఆధారంగా.**

39. హెచ్‌డీఐ, ఐ హెచ్‌డీఐలు సమానంగా ఉండే దేశాలు?

**జ: పరిపూర్ణ సమానతలు సాధించిన దేశాలు**

40. ఐహెచ్‌డీఐ విలువ తక్కువగా ఉండడం దేన్ని సూచిస్తుంది?

**జ: అసమానతలు ఎక్కువగా ఉండడం**

41. ఐహెచ్‌డీఐ ఎన్ని దేశాల్లో గణించారు?

**జ: 139 దేశాలు**

42. లింగ సంబంధిత అసమానత సూచీ (GII) 2010లో తీసుకున్న అంశాలు?

**జ: 1) లింగ అసమానతలు**

**2) ప్రసూతి మరణాల రేటు**

**3) పార్లమెంట్‌లో స్త్రీల ప్రాతినిధ్యం**

43. 2010 లింగ సంబంధిత అసమానత సూ చీ లో మొదటి స్థానం సాధించిన దేశం ?

**జ: నెదర్లాండ్స్–1st ర్యాంక్ – 0.174 పాయింట్లు–లింగ సమానత సాధించింది**

44. జీఐఐ-2010లో చివరి స్థానం సాధించిన దేశం? **జ: యెమెన్**

45. జీఐఐ-2010లో ఇండియా ర్యాంక్?

**జ: 122వ ర్యాంక్ – 0.748 పాయింట్లు**

46. అసమానతల వల్ల ప్రపంచ మానవ అభివృద్ధి సూచీ – 2010 (World HDI - 2010)లో ఎంత నుంచి ఎంతకు తగ్గింది?

**జ: 0.62 నుంచి 0.49కి**

47. హెచ్‌డీఐ-2010 ప్రకారం ఇండియాలో ఆయుఃప్రమాణం? **జ: 64.4 ఏళ్లు**

48. తలసరి స్థూల జాతీయ ఉత్పత్తి ఎంత? (PPP లో) **జ: 3,337 డాలర్లు**

49. భారతదేశంలో జాతీయ మానవాభివృద్ధి నివేదికను ఎవరు రూపొందిస్తారు?

**జ: ప్రణాళిక సంఘం**

50. ప్రణాళిక సంఘం భారతదేశంలో హెచ్‌డీ ఐని గణించడానికి తీసుకునే అంశాలు?

జ: **యూఎన్‌డీపీ తీసుకున్న అంశాలే**

51. భారతదేశంలో హెచ్‌డీఐ గణన ఎన్ని రాష్ట్రాల్లో చేశారు? **జ: 15 రాష్ట్రాల్లో(దత్తాంశం కొరత కారణంగా అన్ని రాష్ట్రాల్లో హెచ్‌డీఐ గణించలేదు)**

52. ఇండియాలో తొలిసారి హెచ్‌డీఐ గణించిన రాష్ట్రం? **జ: మధ్యప్రదేశ్**

53. ఇండియా మానవాభివృద్ధి సూచీ 1981లో ఎంత? **జ: 0.302**

54. ఇండియా మానవాభివృద్ధి సూచీ 1991లో ఎంత? **జ: 0.381**

55. 2001లో భారత్ మానవాభివృద్ధి సూచీ ఎంత? **జ: 0.472**

56. మానవాభివృద్ధి సూచీలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం? **జ: కేరళ –0.638**

57. మానవాభివృద్ధి సూచీలో మొదటి ఐదు రాష్ట్రాలు?

జ: **1) కేరళ, 2) పంజాబ్, 3) తమిళనాడు,**
**4) మహారాష్ట్ర, 5) హర్యానా**

58. హెచ్‌డీఐలో చివరిస్థానంలో ఉన్న రాష్ట్రం?

జ: **బీహార్, 15వ స్థానం – 0.367**

59. హెచ్‌డీఐలో ఆంధ్రప్రదేశ్ స్థానం?

జ: **10 (0.416)**

60. UNFPA (United Nations Fund for Population Activities) 1997లో భారతదేశంలో మానవాభివృద్ధిపై ప్రచు రించిన గ్రంథం?

జ: **ఇండియా టువార్డ్స్ పాపులేషన్ అండ్ డెవలప్‌మెంట్ గోల్స్**

61. మహబూబ్–ఉల్–హక్ ఏ గ్రంథంలో వివిధ రాష్ట్రాల హెచ్‌డీఐని గణించారు?

జ: **హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇన్ సౌత్ ఆసియా**

62. మహబూబ్–ఉల్–హక్ చేసిన హెచ్‌డీఐ గణనలో మొదటిస్థానం పొందిన రాష్ట్రం?

జ: **కేరళ (మధ్యప్రదేశ్ – చివరి స్థానం)**

63. హెచ్‌డీఐని గణించడానికి అనేక అంశాలు తీసుకున్నది ఎవరు? **జ: బిష్వజిత్ గుహ**

64. బిష్వజిత్ గుహ సూచించిన హెచ్‌డీఐ ఎన్ని రకాలు? **జ: నాలుగు**

65. బిష్వజిత్ గుహ హెచ్‌డీఐ గణనకు తీసు కున్న మొత్తం అంశాలు ఎన్ని? **జ: ఆరు**

66. బిష్వజిత్ గుహ హెచ్‌డీఐని ఎలా గణించారు?

జ: **యూఎన్‌డీపీ తీసుకున్న అంశాల ఆధారంగా**

67. బిష్వజిత్ గుహ హెచ్‌డీఐ$_1$ గణనకు తీసుకున్న అంశాలు ఏవి?

జ: **1) ఆయుర్దాయం, 2) అక్షరాస్యత**
**3) తలసరి ఆదాయం**

68. గుహ హెచ్‌డీఐ$_2$కు ఏ అంశం కలిపి హెచ్‌డీ ఐ$_3$ని రూపొందించారు?

**జ: పేదరిక నిర్మూలన**

69. గుహ హెచ్‌డీఐ$_3$కు ఏ అంశం కలిపి హెచ్‌డీ ఐ$_4$ని రూపొందించారు? **జ: పట్టణీకరణ**

70. గుహ సూచీల్లో సమగ్ర సూచీగా దేన్ని భావిస్తారు? **జ: హెచ్‌డీఐ$_4$**

71. పై నాలుగు సూచీల్లో ప్రథమస్థానం పొందిన రాష్ట్రం? **జ: కేరళ**

72. గుహ ఏ గ్రంథంలో హెచ్‌డీఐ సూచీలను వివరించారు?

**జ: ''ఎ స్టడీ ఆఫ్ ఇంటర్ స్టేట్ డిస్పారిటీ''**

73. ఆంధ్రప్రదేశ్ మానవాభివృద్ధి నివేదిక (APMDR) ను రూపొందించేది ఎవరు?

జ: CESS - Centre for Economic and Social Studies. (ఆర్థిక సామాజిక అధ్యయనాల సంస్థ)

74. ఏపీ హెచ్‌డీఆర్‌ను ఎప్పుడు రూపొందిం చారు? **జ: 2008**

75. ఏపీ హెచ్‌డీఆర్ 2008ని ఏ సంవత్సరం సమాచారం ఆధారంగా రూపొందిం చారు? **జ: 2001**

76. హెచ్‌డీఐ–1991 ప్రకారం మొదటి స్థానంలో ఉన్న జిల్లాలు?

**జ: 1) హైదరాబాద్, 2) కృష్ణా**

77. హెచ్‌డీఐ –1991 ప్రకారం చివరి స్థానంలో ఉన్న జిల్లాలు? **జ: విజయనగరం(23), మహబూబ్‌నగర్ (22వ స్థానం)**

78. హెచ్‌డీఐ–2001 ప్రకారం మొదటి స్థానంలో ఉన్న జిల్లాలు?

**జ: 1) హైదరాబాద్, 2) కృష్ణా**

79. హెచ్‌డీఐ–2001 ప్రకారం చివరి స్థానంలో ఉన్న జిల్లాలు?

**జ: మహబూబ్‌నగర్ (23), విజయనగరం(22)**